11

# నిత్య బహుమానము మరియు శిక్ష

మన మనస్సులు గ్రహించడానికి కష్టమైన భావన "నిత్యత్వము," ఎన్నటికిని అంతముకాని ఉనికి, మనము చూడగల తాకగలదంతా, అంటే మన భౌతికమైన విశ్వంలో ఉన్నదంతా ఆద్యంతాలను కలిగి ఉంది. గనుక నిత్యత్వము అనే భావనతో పెనుగులాడి గెలుపొందడం అతీతంగా ఉంటుంది. నిత్యత్వమనేది మన అనుభవానికి మించినదై యున్నందున, దాన్ని గ్రహించడం మన మనస్సులకు దాదాపుగా అసాధ్యమే.

ఈ అల్పమైన జీవిత కాలంలో మనం నిత్య సౌభాగ్యాన్ని అందుకోగలిగిన పనులను చేసి ఆ హక్కును సంపాదించుకోలేమని మనకు తెలిసినా దేవుడు అనేక అద్భుతాలను పొందుపరచిన పరలోకాన్ని మనకు సిద్ధపరచి ఉంచాడని నమ్ముతాం. అలాగే నరకంలోని ఘోర యాతనలను తిరస్కరిస్తాం. అల్పమైన జీవిత కాలంలో మనం చేసిన పనులు అనంతమైన శిక్షను పొందగలిగినవి కావని అనుకుంటాం. అవి నీతితో దేవుని ప్రతీకారానికి పాత్రమయ్యేకంటె నీతిగా దేవుని కృపకు కనికరానికి పాత్రులవడం మంచిదని మనం అనుకుంటాం.

## మానవ భావనలు

ఈ విషయాన్ని గూర్చి మనిషికి ఆసక్తి అవగాహనలు తేనందువల్ల మరణానంతరం నాలుగు ప్రధానమైన శిక్షాభావాలకు దారితీసింది:

మొదటిది, యూనివర్సలిష్టు భావన: ప్రేమ కనికరములుగలవాడైనందున భూమిమీద వారు గడిపిన జీవిత విధానాలతో నిమిత్తం లేకుండ, కడకు దేవుడు నరులందరికి పరలోకమందు నిత్య జీవాన్ని ప్రసాదిస్తాడనేది. ఏ విధమైన శిక్ష ఉండదని కొందరు నమ్ముతారు, వీరిలో కొందరైతే కొంతవరకు శిక్ష ఉంటుందని నమ్ముతారు. ఈ వ్యత్యాసాలు ఎలాగున్నా, ప్రతివారు చివరికి పరలోకం వెళ్లతారని ఈ యూనివర్సలిష్టులు నమ్ముతారు.

రెండు, రూపుమాపబడుననువాదుల భావన: చివరి తీర్పు జరిగిన తరువాత దుష్టులు ఉనికిలోనే ఉండరని ఈ జనులవాదన. (1) దుష్టులైన మృతులు ఎన్నటికి లేపబడరనియు, సజీవులైన దుష్టులు లయము చేయబడుదురనియు వీరిలో కొందరి వాదన. (2) అందరు మృతులలోనుండి లేపబడిన తరువాత, సజీవులు మృతులునైన దుష్టులందరు నాశనం చేయబడతారని మరికొందరి వాదన. (3) దుష్టులందరు లేపబడి సత్యాన్ని నేర్చుకునే అవకాశం యిప్పించబడతారని మరికొందరి వాదన. వారిలోను సజీవులలోను సత్యాన్ని నేర్చుకొన నిరాకరించేవారు లయపరచబడుదురట. (4) ఇంకను యితరులు ఏమని

నమ్ముతారంటే. సత్యాన్ని నేర్చుకునే అవకాశం లేని దుష్టులు లేపబడి మరో అవకాశం యిప్పించబడతారు. వారు సత్యాన్ని నిరాకరించారంటే, సజీవులై సత్యాన్ని అంగీకరించని వారితో పాటు నశింపచేయబడతారు.

మూడవది, సత్యాన్ని నిరాకరించినవారికి అంతము లేని శిక్షయందు అనేకులు విశ్వసించుతారు. అక్షరార్థమైన భౌతికమైన అగ్ని దుష్టులను నిరంతరం బాధిస్తుందని కొందరు నమ్ముతూ ఉండగా, దుష్టులు అనుభవించే వేదనను వర్ణించడానికి అగ్ని ఉపయోగించబడుతుందని మరికొందరు నమ్ముతారు. ఒకడు అనుభవించే శిక్షయొక్క పరిమాణం వాని పాపముల భయంకరత్వం మీద ఆధారపడుతుందని, సత్యాన్ని నేర్చుకునే అవకాశం లేనివారికి శిక్షాభారం తక్కువగా ఉంటుందని కొందరు నమ్ముతారు.

నాల్గవది, కృప యొక్క స్థితిలో చనిపోయి తగినంత శిక్షను పొందనివారు ఈ స్థితినుండి విడిపింపబడి పరలోకం వెళ్లకముందు తమ పాపములకు కొంతమేరకు శిక్ష అనుభవించాలని కొందరు నమ్ముతారు. పర్గెటోరీలో వారు నివసించే కాలం భూమిమీద వారు జీవించిన విధానం మీద ఆధారపడియుంటుందనీ (మాసెస్) పూజలు, ప్రార్థనలు, యితరులు తమపట్ల చేసే సత్క్రియలు, బాధలు వారికి సహాయపడతాయని వారి నమ్మకం.

దేవుని ప్రేమ, కనికరము, కృప అనేవాటితో నిత్య శిక్షను పొందిక చేయలేమని కొందరు నమ్ముతారు. గనుక, ప్రేమ, దయ, ఓర్పుగల దేవునికి పొందికగా ఉండునట్లు వీరు బైబిలును వ్యాఖ్యానింపజూతురు (1 తిమోతి. 1:2; 1 యోహాను 4:8) వీరు దేవుని వేరొక పక్షాన్ని చూడ మరతురు: దేవుడు ఉగ్రతగలవాడును, ప్రతీకారము చేయువాడునైనట్టు వీరు చూడరు.[1] ఆయన దుర్నీతిని లేక భక్తిహీనతను ద్వేషిస్తాడు (హెబ్రీ. 1:9), కాఠిన్యం చూపుతాడు (రోమా 11:22), ఆయన దహించు అగ్నియై యున్నాడు (హెబ్రీ. 12:29). "కాబట్టి దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడిపోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్నయెడల నీమీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికివేయ బడుదువు" (రోమా 11:22) అని రాయబడియుంది. హెబ్రీ. 10:31 యిలా అంటుంది: "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము."

దేవుడు దయగలవాడును కఠినుడునైయున్నాడు. ఆయనకు లోబడువారి యెడల ఆయన దయగా చూచువాడైయున్నాడు. కాని తన చిత్తమునకు విరోధముగా తిరుగుబాటు చేయువారిని కఠినముగా శిక్షించువాడునైయున్నాడు (ద్వితీయో. 5:9, 10). పాత, క్రొత్త నిబంధనలనే రెండింటిలోను ఆయన అనుగ్రహము కాఠిన్యములు కన్పిస్తాయి. ఉదాహరణకు, దావీదు పట్ల ఆయన కనుపరచిన దయ, పాతనిబంధనలో దేవుని కనికరమును బయలుపరచుతుంది. ధర్మశాస్త్ర ప్రకారం, బత్షెబాతో తాను చేసిన పాపము నిమిత్తమును ఊరియా హత్య నిమిత్తమును దావీదు చంపబడవలసినవాడైయున్నాడు (లేవీ. 20:10; సంఖ్య. 35:30). ఏదియెలాగున్నా, దేవుడు అతని కనికరించి, అతని పాపములను క్షమించాడు. ఎందుకంటె అతడు దేవుని ప్రేమించాడు. దేవుడు అతని ప్రేమించాడు (2 సమూ. 12:13). ఆయనకు విరోధంగా తిరుగుబాటు చేసి మొండి తనం చూపినవారిని, అంటే – నోవహు దినములలోని దుష్ట లోకాన్ని ఆయన విడిచి పెట్టలేదు (2 పేతురు 2:5). దేవుని కాఠిన్యము అన్యాగ్నిని

తెచ్చిన నాదాబు అబీహులను కాల్చివేయడంలోను (లేవీ. 10:1-3), పాత నిబంధనలోని యితర సంఘటనలలోను వర్ణింపబడింది.

క్రొత్త నిబంధనలో, పేతురుతోను (లూకా 22:31, 32) పౌలుతోను (1 తిమోతి 1:15, 16) యితరులతోను కనుపరచిన వైఖరిలో దేవుని దయ చిత్రించబడింది. అననీయ, సప్పీరాల (అపో. 5:1-10) మరియు హేరోదు మరణాల్లో (అపో. 12:20-23), ఆయన ఉగ్రత కనుబడుతుంది. తమ దోషముల నిమిత్తము వారు చంపబడ్డారు.

అవిధేయులపట్ల ఆయన చూపిన వైఖరి దేవుడు కాఠిన్యము చూపగలడని చూపుతుంది. దేవుడు ప్రేమామయుడైన దేవునిగా మాత్రమే చూచేవారు, పాపము పట్ల ఆయన విముఖతయు, తన చిత్తానికి లోబడనివారికి ఆయన శిక్షయు గమనించనివారై యున్నారు.

## దేవుని భావన

నీతిమంతులకు నిత్యబహుమానమును అనీతిమంతులకు నిత్య శిక్షయు దేవుడు ఇస్తాడా? "నిరంతరము" అనేది బహుమానికేగాని శిక్షయొక్క దీర్ఘ కాలాన్ని కనుపరచదా? (మత్తయి 25:46 చూడు.) నిత్య శిక్ష అనేది సంఘ పారంపర్యమే గాని బైబిలు ఉపదేశం కాదా మనుష్య బహుమానం లేక వాని శిక్ష ఎంత దీర్ఘమైనది అని తెలిసికొనడానికి శ్రేష్ఠమైన మార్గం. దేవుని ప్రత్యక్షతలో కనుగొనడమే. దేవుడు బోధించేది ఏదో అది సరియైనది.

ఆది భాషను ఆధారం చేసికొని, బహుమానము మరియు శిక్ష ఎంత కాలమని బైబిలు బోధిస్తుందో మనం తేలికగా తీర్మానించగలం. రెండును నిరంతరమని చెప్పబడ్డాయి.

*Olam* అనే పదానికి "ఎన్నటికి అంతముకాని" అన్న భావం తప్పనిసరిగా చెప్ప నవసరం లేదు. కాని, సాధారణంగా, "నిరంతరమైన" లేక "ఉనికిని కొనసాగించు" [age-enduring].[2] సందర్భము, లేదా యితర లేఖనాలు – కొంత పరిమితీ కాలమా లేక నిత్యత్వ మంతటనా అనే విషయం తేల్చుతాయి. దానియేలు 12:2లో ఒకే ఒక పాత నిబంధన భాగము బహుమానము శిక్ష అనేవాటికి సంబంధించి olam అనే పదాన్ని ప్రయోగించింది. "మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్య జీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు." ఈ వచనాన్ని "age encompassing"; అనే భావంతో వ్యాఖ్యానించవచ్చు. అయినా, యివి నిరంతరం కొనసాగేవని క్రొత్తనిబంధన బోధించినట్టయితే, దాని ప్రకారమే ఈ లేఖన భాగం వ్యాఖ్యానించవలసి వస్తుంది.

*Eis* అనే *aion* అనే పదమునకు ముందు రాకపోతే, *aion*[3] అనే గ్రీకు పదమును "age" అనే కాల ప్రమాణంగా పరిగణించాలి (మత్తయి 28:20), *aion* అనే పదమునకు, eis అనే పదం ముందు వస్తే, "into the age" అని దాని అర్థం. ఇది సంభవించినప్పుడు, "forever" అని దాన్ని తర్జుమా చేయాలి (మత్తయి 6:13; 21:19; [KJV] లూకా 1:33, 55). ("*Eis tous aionas tou aionas*") అన్నట్టు తిరిగి ఉపయోగించితే,

అక్షరార్థంగా, "into the ages of the ages" "యుగయుగములు" అని తర్జుమా చేయవచ్చు (ఫిలిప్పీ. 4:20; 1 తిమోతి 1:17). *Aionios* అనేది "నిత్యము" అని ఎల్లప్పుడు సూచింపబడింది (మత్తయి 18:8; 19:16, 29).[4]

*Aion* అనేదానికి ముందు eis వచ్చిన ఈ క్రింది వచనాలు "నిరంతరం," అక్షరార్థంగా "into the age" (యుగములోనికి) మరియు భవిషత్ బహుమానం లేక శిక్షను సూచించడానికి ఉపయోగించబడింది:

> ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును (యోహాను 6:51; 6:58).
>
> ఒకడు నా మాటగైకొనిన యెడల వాడెన్నడును మరణము పొందడని ... [నిరంతరం] (యోహాను 8:51, 52).
>
> నేను వాటికి నిత్య జీవము నిచ్చుచున్నాను. అవి ఎన్నటికి నశించవు (యోహాను 10:28).
>
> బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికి చనిపోడు (యోహాను 11:26).
>
> దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును (1 యోహాను 2:17).
>
> వారి కొరకు గాఢాంధకారము నిరంతరము భద్రము చేయబడియున్నది (యూదా 13బి). (*Aion* 2 పేతురు 2:17లో ముందు చేతి ప్రతుల్లో కన్పించదు; యూదా 13కు సమాంతరంగా ఉండే).

కొన్ని వచనాలలో *aion*కు ముందు *eis* వచ్చి, తిరిగి చెప్పబడితే, "forever and ever" "యుగయుగములు" అని తర్జుమా చేయబడింది – భవిష్యత్ బహుమానం, శిక్షకును సూచించుతూ:

> వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును; ... రాత్రింబగళ్లు నెమ్మది లేనివారై యుందురు (ప్రకటన 14:11).
>
> వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు (ప్రకటన 20:10).
>
> వారు యుగయుగములు రాజ్యము చేయుదురు (ప్రకటన 22:5).

భవిష్యత్ బహుమానము, శిక్ష అనేవాటిని సూచించడానికి *aionios* ఈ మూడు వచనాలలో ఉపయోగించబడింది. ఇక్కడ "యుగయుగములు" అని తర్జుమా చేయబడింది:

> రెండు చేతులును రెండు పాదములును కలిగి నిత్యాగ్నిలో పడవేయబడుట కంటె కుంటివాడవుగానో అంగహీనుడవుగానో జీవములో ప్రవేశించుట నీకు మేలు (మత్తయి 18:8).
>
> ... విడిచిపెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును; ఇదిగాక నిత్యజీవమును

> స్వతంత్రించుకొనును (మత్తయి 19:29; మార్కు 10:30; లూకా 18:30లను చూడు).
>
> శపింపబడినవారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి (మత్తయి 25:41).
>
> వీరు నిత్య శిక్షకును నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు (మత్తయి 25:46).
>
> క్షణ మాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమా భారము కలుగ చేయుచున్నది (2 కొరింథీ. 4:17).
>
> చేతి పనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోక మందు మనకున్నదని యెరుగుదుము (2 కొరింథీ. 5:1).
>
> వారు ... నిత్య నాశనమను దండన పొందుదురు (2 థెస్స. 1:9).
>
> ... ఏర్పరచబడినవారు నిత్యమైన మహిమలో కూడ క్రీస్తు యేసునందలి రక్షణపొందవలెనని ... (2 తిమోతి 2:10; 1 పేతురు 5:10 చూడు).
>
> ... ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును (2 పేతురు 1:11).

"నిత్య తీర్పు" (హెబ్రీ. 6:2), "నిత్య విమోచన" (హెబ్రీ. 9:12), మరియు "నిత్య స్వాస్థ్యము" అనేవాటిని గూర్చి కూడ మనం చదువుతాం (హెబ్రీ. 9:15).[5]

నీతిమంతులకు బహుమానం ఎంతకాలమో అనీతిమంతులకు శిక్షయు అంతేకాలము ఉండునట్లుగా ముందు చెప్పబడిన లేఖనాలు పరిశీలించడంవలన తెలుస్తుంది. నీతిమంతులు యుగయుగములు బహుమానం పొందువారైయుంటే, దుష్టులు యుగయుగాలు శిక్షింపబడతారు. నీతిమంతులు నిత్యము పరలోకమందుంటారని ఎలా వాగ్దానం చేశాడో, అనీతిమంతులు కూడా నిత్యము శిక్షింపబడతారని ఆయన వాగ్దానం చేశాడు.

అపవాదియు వాని దూతలును ఏ శిక్ష పొందుతారో, దుష్టులు కూడ అదే శిక్షను పొందుతారు (మత్తయి 25; 41). అపవాది, క్రూరమృగమును అబద్ధ ప్రవక్తతో కూడా, "యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" అని ప్రకటన 20:10 అంటుంది. ఆ బాధింపు యుగయుగాలు ఉంటుందనే ఆ వచనం జ్ఞాపకం చేయలేదు. అది అంతవరకే అయ్యున్నట్టయితే అది ఎంతకాలమో సూచింపబడినట్టుండేదే, కాని "రాత్రింబగళ్లు" అనే మాట కూడ అందులో చేర్చబడింది (రాత్రింబగళ్లు యింకా ఏ మాత్రం ఉండక పోయినా, ప్రకటన 22:5 ప్రకారం) శిక్షకొనసాగింపబడే శిక్షయని అది నిత్య శిక్షయని సూచించడాన్ని నొక్కి చెప్పినట్టుంది.

సొదొమ గొమొఱ్ఱాలు "నిత్యాగ్ని" దండన అనుభవించి దృష్టాంతముగా ఉంచ బడెను" అనే దానిమీద "నిత్యాగ్ని" అంటే రూపమాపబడడమనే అర్థాన్ని చెప్పారు (యూదా 7). ఆ ప్రయోగం ఫలితాలకే గాని కాలానికి సూచనగా అది వర్తింపచేయకూడదని

వారు నమ్ముతారు. అలాటి తీర్మానంతో వచ్చే తంటా ఏమంటే–సొదొమా గొమొఱ్ఱా (ఆది. 19:27–29) యొక్క నాశనం నిత్య నాశనం కాదని. "విమర్శ దినమందు ఆ పట్టణపు గతికంటె సొదెమ గొమొఱ్ఱా ప్రదేశముల గతి ఓర్వతగినదై యుండునని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్తయి 10:15). సొదోమ గొమొఱ్ఱాల నివాసులు తీర్పు దినాన ప్రభువు ఎదుట ప్రత్యక్షమైనట్టయితే, "నిత్యాగ్ని" వారిని లేకుండ లయపరచలేదు గాని, వారిని కేవలం "నాశనం" చేసింది. తరువాత పాఠంలో, దుష్టులు యొక్క నాశనముయొక్క స్వభావం ఎలాటిదో చూద్దాం. సొదొమ గొమొఱ్ఱాలను "నాశనం" చేసిన నిత్యాగ్ని రెండు విధానాలలో మాదిరియైయుంది: (1) దేవుడు దుష్టులను శిక్షించువాడని తెలుపుతుంది (2) దేవుడు కఠినమైన శిక్షను కూడా యిస్తాడని అది చూపుతుంది.[6]

## ముగింపు

దేవుడు తనకు విధేయులు కానివారిని యుగయుగములు శిక్షిస్తాడనే ఆలోచన భయానకంగా ఉంటుంది, అయితే ఆ ఉపదేశం ఆయన వాక్యంలో ఉంది నీతిమంతుల దీవెన ఎలా నిత్యమయ్యిందో, అనీతిమంతుల శిక్షయు నిత్యమైనదే. మనం చేసే పనులన్నింటిలో దేవుని ఆనందింపజేయు తలంపును యిది పుట్టించాలి. ఆయనతో నిత్యత్వము పరలోకంలో ఉండే భాగ్యాన్ని మనం పొంది, అపవాదితోను వాని దూతలతోను నిత్యాగ్నిని తప్పించుకొనడానికి ప్రతి ప్రయాస, ప్రతి కష్టము, ఆయనను సేవించుటలో ప్రయోజనకరమై యుంది.

---

సూచనలు

[1]రోమా 1:18 2:8 3:5; 12:19; ఎఫెసీ. 5:6 కొలస్సీ. 3:6; 2 థెస్స. 1:8. [2]*Olam* అనే పదంపై చర్చకు "భూమ్యాకాశముల గతి" అనే పాఠమును చూడు. [3]*Aion* "లోకము" "world" అని కొన్ని సందర్భాలలో KJV తర్జుమా చేసింది (మత్తయి 12:32; 13:22), కాని "age" అని అతి ప్రాచీన చేతి ప్రతులలో ఉంది. [4]*Aion* అనేది "age" అనక ముందే, "లోకము" అని ఉపయోగించబడింది. కొన్ని సార్లు దీన్ని *kosmos* గా ఉపయోగించారు. [5]నీతిమంతుల బహుమానం అనే పాఠంలో "నిత్య జీవము" అనే చర్చను చూడు. [6]ఈ చర్చలో "నిత్య జీవం" అనే దానిని గూర్చి కొద్దిగానే చర్చించాను.